సాక్షి
రంగారెడ్డి
బుధవారం : 28 : ఫిబ్రవరి : 2024



గమ్యం గతి తప్పుతోంది!

సరైన సమయానికి.. అనుకున్న ప్రదేశానికి వెళ్లాలనే తొందరలో ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. 8లో ▸



లైసెన్స్‌లు ఇవ్వాలి

ట్రాక్టర్లు నడిపే పంచాయతీ కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. 8లో ▸



నిబంధనలు తప్పనిసరి

ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి సూచించారు. 8లో ▸

న్యూస్‌రీల్

రైతుబంధు, రైతుబీమా నిధులు పక్కదారిపై విచారణ



ఆగిర్యాలలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రాజారత్నం

కొందుర్గు: రైతుబంధు, రైతుబీమా నిధులను ఏఈఓ శ్రీశైలం పక్కదారి మళ్లించిన సంఘటనపై మంగళవారం అధికారులు విచారణ ప్రారంభించారు. షాద్‌నగర్ ఏడీఏ రాజారత్నం, ఏఓ మధుసూదన్ మండల పరిధిలోని ఆగిర్యాల, తంగెళ్లపల్లి, వెంకిర్యాల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. బాధితులు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. అయితే ఏఈఓ తమ వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోలేదు కానీ తమ గ్రామానికి చెందిన కొంతమంది మరణించినప్పటికీ రైతుబీమా డబ్బులు రాలేదని వెంకిర్యాల, తంగెళ్లపల్లి గ్రామస్తులు తెలిపారు. ఆగిర్యాలలో బేగరి కిష్టమ్మ ధ్రువపత్రాలు ఓ ముస్లిం రైతు పేరున ఎడిట్‌చేసి రైతుబీమా డబ్బులు ఖాజేసిన విషయమై అధికారులు విచారణ చేశారు.

మామిడి సీజన్ ప్రారంభం

మార్చి 15 నుంచి పూర్తి స్థాయిలో దిగుబడులు



సాక్షి,సిటీబ్యూరో: మామిడి సీజన్ ప్రారంభమైంది. బాటసింగారం పండ్ల మార్కెట్‌కు మంగళవారం 65–70 టన్నుల మామిడి కాయలు దిగుమతి అయినట్లు అధికారులు తెలిపారు. సీజన్‌కు అనుగుణంగా పండ్ల మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. మార్చి 15 నాటికి మార్కెట్‌కు పూర్తి స్థాయిలో మామిడి దిగుమతులు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. మామిడి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ కమిటీ 19.27 ఎకరాల్లో ఏర్పాట్లు చేపట్టింది. ఈ సీజన్‌లో 900 నుంచి 1100 వాహనాలు యార్డుకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా సన్నాహాలు చేపట్టారు. యార్డు పక్కనే ఉన్న 7 ఎకరాల స్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించారు. ఈ సీజన్ కోసం ప్రత్యేకంగా మరో షెడ్డు నిర్మించారు. మంచినీటి కోసం ప్రస్తుతం ఉన్న 5 ట్యాంకులతో పాటు మరో 2 ట్యాంకులు ఏర్పాటు చేశారు. విద్యుత్ సదుపాయంతో పాటు జనరేటర్‌ను అందుబాటులో ఉంచారు.

సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌కు భారీ భద్రత

ఉప్పల్: ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మార్చి నెల ఒకటవ తేదీ నుంచి మూడవ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించే సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లకు భారీ భద్రతను కల్పిస్తున్నట్లు రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. సెలబ్రిటీల మ్యాచ్‌కు క్రీడాభిమానులు భారీగా వచ్చే అవకాశం ఉన్నందుకు అందుకు తగిన విధంగా భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు. టికెట్ల పంపిణీ, సెక్యూరిటీ పరమైన అంశాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలించాలని, అందుకు సంబంధించి నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలన్నారు. స్టేడియంలో ప్రతి కదలికను పసిగట్టే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సరైన పార్కింగ్ వసతి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు పద్మజ, కరుణాకర్, అరవింద్ బాబు, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లాలకు మోటార్లు బిగిస్తే చర్యలు: జలమండలి

సాక్షి, సిటీబ్యూరో: నల్లాలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవని జలమండలి హెచ్చరించింది. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు మోటార్లు బిగించుకోవడంతో మిగిలిన వినియోగదారులకు లో–ప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతోందని పేర్కొంది. ఇలా చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించింది. జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ మహా నగరానికి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నట్లు గుర్తు చేసింది. జలమండలి విజిలెన్స్ బృందాన్ని రంగంలోకి దింపినట్లు పేర్కొంది. ఎవరైనా వినియోగదారులు నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తామని హెచ్చరించింది.



సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షి, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు



మహిళల జోష్

చేవెళ్ల చేజారొద్దు

సెంటిమెంట్ స్థానంలో ఎంపీ సీటు గెలిచి తీరాలి

- రాష్ట్రంలో 14 చోట్ల విజయం సాధించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు
- ఎన్నికల శంఖారావం పూరించిన కాంగ్రెస్



సభకు హాజరైన మహిళలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా/ మొయినాబాద్: కాంగ్రెస్ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. చేవెళ్ల సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ మంగళవారం ఇక్కడి నుంచే లోక్‌సభ ఎన్నికల సమరానికి సన్నద్ధతను ప్రకటించింది. తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ స్థానాలుండగా వీటిలో 14 స్థానాలకు తగ్గకుండా గెలిచితీరాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ చేవెళ్లను చేజారనివ్వొద్దని కార్యకర్తలకు సూచించింది. ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మంగళవారం రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా జన జాతర పేరుతో చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించింది.

భారీ మెజార్టీతో గెలిపించాలి

సీఎం సహా ఇతర ముఖ్యనేతలంతా మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డితో కలిసి ర్యాంప్‌పైకి చేరి కార్యకర్తలకు అభివాదం చేశారు. చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయబోయేది సునీతనే అని పరోక్ష సంకేతాలు ఇవ్వడం గమనార్హం. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్ పాల్గొన్నారు.

ప్రతి హామీ నెరవేరుస్తాం



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకుంటుంది. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు అమలు చేసింది. జీతాలివ్వలేని పరిస్థితి నుంచి 1వ తేదీనే వేతనాలిచ్చే పరిస్థితికి తీసుకొచ్చింది. 14 సీట్లు గెలిచి తీరాల్సిందే.

– మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం

మహిళల ముఖాల్లో వెలుగులు



మహిళల ముఖాల్లో వెలుగులు కనిపిస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తే.. మోదీ వచ్చిన తరువాత రూ.1200కు పెరిగింది. ఈ ధరల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపశమనం కల్పించింది.

– తీగల అనితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్, రంగారెడ్డి

ఎల్ఆర్ఎస్‌తో ఎంతో మేలు



ఎల్ఆర్ఎస్‌తో జిల్లాకు ఎంతో మేలు జరుగనుంది. అన్ని జిల్లాలకు రంగారెడ్డి రైలు బోగీ లాంటిది. సంపన్న జిల్లాగా ముద్రపడ్డ జిల్లాను కేసీఆర్ ప్రభుత్వం అనాథగా మార్చింది. నేవీ ప్రాజెక్టు, రైల్వే లైను, రోడ్డు విస్తరణ చేపట్టకుండా అడ్డుకుంది.

– రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, పరిగి

అవమానాలు భరించలేకే..



బీఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డాం. అవమానాలు ఎదుర్కొన్నాం. కేసులపాలయ్యాం. కాంగ్రెస్‌లోకి రావడం సంతోషంగా ఉంది. పేదల ఆశాజ్యోతిగా రేవంత్‌ను నమ్ముతున్నా. మనం చేవెళ్లను గెలిపించుకుని సీఎంకు గిఫ్ట్‌గా ఇవ్వాలి.

– సునీతారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్, వికారాబాద్



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

ఇది తాత్కాలిక విరామమే..



మాట్లాడుతున్న కేటీఆర్

- మళ్లీ మంచిరోజులు వస్తాయి
- ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషిచేయండి
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

తుర్కయంజాల్: 'కారు 24 ఏళ్ల పాటు 100 స్పీడ్‌తో ప్రయాణించి, ప్రస్తుతం సర్వీసింగ్ మాత్రమే వెళ్లింది. ఇది తాత్కాలిక విరామం మాత్రమే, కొన్ని నెలల్లోనే మంచి రోజులు వస్తాయి.. ఓటమితో కుంగిపోవద్దు.. మనలో పోరాట పటిమ అలాగే ఉంది' అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలోని వేద కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అమలుకు సాధ్యం కాని 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన స్థాయికి తగ్గట్లుగా మాట్లాడం లేదని, అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కృష్ణానది జలాల మీద హక్కులను కేంద్రానికి కట్టబెట్టాడని మండిపడ్డారు. రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా తొంభై శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, కేవలం కాల్వలు తవ్వితే రైతులకు సాగు, తాగు నీరు అందిచవచ్చన్నారు. పదేళ్ల అధికారం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకలితో ఉన్నారని, ఆ పార్టీలో జిల్లాకో ముఖ్యమంత్రి ఉన్నాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు ఎక్కువ సమయం అవసరం లేదని 6 నుంచి 9 నెలలు పోతే వాళ్లకు వాళ్లే కొట్టుకుంటారని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అయినప్పటికీ ప్రజలకు వివరించడంలో వెనుకబడ్డామని స్పష్టంచేశారు. బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీ వరకు పార్టీని బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన బూటకపు హామీలపై ప్రజల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. అక్రమ కేసులకు భయపడొద్దని, ఎవరికి ఏ ఇబ్బంది ఎదురైనా గంటలో మీ ముందుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడని, ఆయన హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సత్తు వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్.. అర్హులు ఖుష్

- ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ నిర్ణయం
- మార్చి 31లోగా లేఅవుట్ల రెగ్యులరైజేషన్
- జిల్లాలో లక్షల్లో పెండింగ్ అప్లికేషన్లు
- దరఖాస్తుదారుల్లో చిగురించిన ఆశలు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం



షాద్‌నగర్‌లో అనుమతిలేని వెంచర్

షాద్‌నగర్: నిబంధనలు పాటించకుండా ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారి కోసం గత ప్రభుత్వం లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)ను తీసుకొచ్చింది. అక్రమ ప్లాట్లలో స్థలాలు కొనుగోలు చేసిన మధ్య తరగతి వారికి గత ప్రభుత్వ ప్రకటన ఊరటనిచ్చినా కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియకు బ్రేక్ పడింది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తుదారుల ఎదురుచూపులు ఫలించనున్నాయి.

భారీగా దరఖాస్తులు

అక్రమ లేఅవుట్‌లలో ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణకు (ఎల్ఆర్ఎస్)కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్టు 31, 2020న జీఓ నంబర్ 131ను జారీ చేసింది. ఈ జీఓకు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించింది. జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున దరఖాస్తులు అందాయి. కార్పొరేషన్ల పరిధిలో 57,583, మున్సిపాలిటీల పరిధిలో 1,77,829, పంచాయతీల నుంచి 2.21 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తుకు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేయడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం వచ్చింది.

కోర్టు కేసుతో అప్పట్లో బ్రేక్

ఎల్ఆర్ఎస్‌కు వచ్చిన దరఖాస్తులు రెండు దశల్లో పూర్తి చేస్తామని గత ప్రభుత్వం చెప్పింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్, నగర పాలక సంస్థల వారీగా విభజించి తర్వాత వీటిని గ్రామం, సర్వేనంబర్, కాలనీ, వార్డు వారీగా దరఖాస్తులను వేరుచేశారు. దరఖాస్తుల ప్రక్రియకు రెవెన్యూ, జలవనరులు, పంచాయతీరాజ్, పట్టణ ప్రణాళిక, అధికారులను నియమించినా కొందరు కోర్టుకు వెళ్లడంతో క్రమబద్ధీకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. పంచాయతీల్లో ఉన్న అక్రమ లేఅవుట్‌లలో కొనుగోలు చేసిన ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎక్కడవేసి గొంగళి అక్కడే అన్న చందగా ఉంది.

పెండింగ్‌లకు పరిష్కారం

ప్లాట్ల క్రమబద్ధీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసింది. దేవాదాయ, వక్ఫ్‌బోర్డు, ప్రభుత్వ, కోర్టు పరిధిలో ఉన్న భూములు మినహాయించి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోనుండగా దరఖాస్తుదారుల్లో ఆనందం నెలకొంది.

గతంలో అందిన దరఖాస్తులు

కార్పొరేషన్లు మున్సిపాలిటీలు	దరఖాస్తులు
బడంగ్‌పేట	46,894
బండ్లగూడ	7,324
మీర్‌పేట	3,365
ఆదిబట్ల	14,886
ఆమనగల్లు	3,720
ఇబ్రహీంపట్నం	16,376
జల్‌పల్లి	11,825
మణికొండ	2,532
నార్సింగి	3,635
పెద్ద అంబర్‌పేట	45,951
షాద్‌నగర్	16,450
శంషాబాద్	7,582
శంకర్‌పల్లి	4,881
తుక్కుగూడ	2,429
తుర్కయంజాల్	47,362

ఆదాయ మార్గం

లేఅవుట్ లేని స్థలాలను క్రమబద్ధీకరించేందుకు ఆదేశాలు రావడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్లాట్ల క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ సమయంలో ఉన్న ప్లాటు మార్కెట్ విలువలో 14 శాతం వసూలు చేయనుంది. చాలా పట్టణాల్లో ప్లాట్లు అధికంగా ఉండటంతో ఆయా మున్సిపాలిటీలు, పంచాయతీలకు భారీగా ఆదాయం రానుంది.

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



ఎల్ఆర్ఎస్ కోసం చాలా మంది దరఖాస్తు చేసి ఏళ్లుగా ఎదురు చేస్తున్నారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు నిర్ణయించడం హర్షణీయం. చాలా మందికి మేలు చేకూరుతుంది.

– రాజుగౌడ్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు, షాద్‌నగర్

మార్గదర్శకాల మేరకు..



ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తాం.

– వెంకన్న, మున్సిపల్ కమిషనర్, షాద్‌నగర్

పూల సోయగాలతో ఫ్లవర్ కాంపిటీషన్



సాక్షి,సిటీబ్యూరో: నగరంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ వేదికగా 'స్వదేశ్ దర్శన్' థీమ్‌తో నిర్వహించిన 'ఫ్లోరిసిటీ–ఇంటర్ కాలేజియేట్ ఫ్లవర్ అరేంజ్‌మెంట్ కాంపిటీషన్' విశేషంగా ఆకట్టుకుంది. మంగళవారం జరిగిన ఈ సృజనాత్మక వేడుక పూల సోయగాలకు వేదికగా నిలిచింది. ఈ ఫ్లవర్ కాంపిటీషన్‌లో నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన దాదాపు 180 మంది పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో హయత్ బృందం మనోహరమైన పూల అమరిక, అల్లికల నైపుణ్యాల ఆధారంగా విజేతలను ఎంపిక చేసి, బహుమతులను అందించింది.

స్టాండింగ్ కమిటీకి 19 నామినేషన్లు

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీకి నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన మంగళవారం తొమ్మిది మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఏడుగురు ఎంఐఎం సభ్యులు కాగా, ఇద్దరు బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారున్నారు.నామినేషన్లు దాఖలు చేసిన ఎంఐఎం అభ్యర్థుల్లో ఎండీ గౌసుద్దీన్, ఎండీ ఖాదర్, ఎండీ.ముజాఫర్ హుస్సేన్, ఫహద్‌బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దాత్, మహమ్మద్ నసీరుద్దీన్, షహీన్‌బేగం, రఫత్ సుల్తానాలున్నారు. కాంగ్రెస్‌లో చేరిన వై.ప్రేమ్‌కుమార్, ఈ.ఎస్. రాజ్ జితేందర్‌నాథ్‌లు కూడా తమ నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో మొత్తం నామినేషన్ల సంఖ్య 19కి చేరింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తులో భాగంగా 15 మంది ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వచ్చారు. ప్రస్తుత పాలకమండలి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నుంచి ఎనిమిది మందికి, ఎంఐఎం నుంచి ఏడుగురికి అవకాశం కల్పిస్తున్నారు. ఎంఐఎం నుంచి ఏడుగురే నామినేషన్లు వేసినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి మాత్రం పది మంది నామినేషన్లు వేయడంతో, ఉపసంహరణ గడువులోగా ఇద్దరు ఉపసంహరించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్పొరేటర్ల సంఖ్యాపరంగా తమకు గెలిచే అవకాశం లేనప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు కూడా నామినేషన్లు దాఖలు చేశారు.

భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి

అల్వాల్: నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి కింద పడి మేస్త్రీ మృతిచెందిన సంఘటన అల్వాల్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నాచారం ప్రాంతానికి చెందిన నడిగొండ రాజు (54) మేస్త్రీగా పని చేస్తున్నాడు. కొద్ది రోజులుగా అల్వాల్ రైల్వే కాలనీలో భవన నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నాడు. మంగళవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR
G.W.O.P.No.18 OF 2024

Between:
Pera Sree Bindu & another ...Petitioners
AND
ALL CONCERNED ...Respondent
To
All concerned

NOTICE

That the above named petitioner is filed GWOP No. 18 of 2024 against the respondent on the file of the Hon'ble Prl.District Judge court, Ranga Reddy District at L.B.Nagar seeking permission **to sell the Minor property by name: Pera Viral Saisuryakartikeya who is aged about 09 years** in the petition schedule property and the Hon'ble court posted the matter on **22.03.2024** for any objections from any person or persons having any objection with regard to the below mentioned property shall appear before the above said court on **22.03.2024** at 10.30 am with relevant documents in person or through counsel, failing which the matter will be decided as per law.

PETITION SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of the plot bearing No.55, admeasuring 267 Sq.yards or 223.25 Sq.mtrs., in Sy.Nos.200 and 201 (old Sy.No.60), situated at Kuntloor Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District and bounded by :-
NORTH: Plot No.54, SOUTH:Plot No.56, EAST: 30' Wide Road, WEST: Plot No.60.

// By Order of the court //

T. BHASKAR REDDY, Advocate
Flat No. 103, Plot No.49 & 50, Blue Ridge Residency, Nagarjuna Nagar Colony, L.B.Nagar, Hyderabad-500068. Cell No. 98480 29212

పంచాయతీ డ్రైవర్లకు లైసెన్స్‌లు ఇవ్వాలి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి

కొందుర్గు: పంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ట్రాక్టర్లు నడిపే పంచాయతీ కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇవ్వాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ చౌదరిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకులు మారినా పంచాయతీ కార్మికుల సమస్యలు తీరడం లేదని వాపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం అమలు చేసి కార్మికులు, కారోబార్లు, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లను ఒకే గాడిలో కట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి వారి నైపుణ్యాన్ని పరిగణనలోకి తీసుకుని నియామకాలు చేపట్టి వేతనాలు అందించాలని కోరారు. అదే విధంగా కార్మికులకు సంబంధిత పనిలో పూర్తిస్థాయి అవగాహన కోసం ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ప్రతీ కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పంచాయతీ కార్మికులతోపాటు ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, నాయకులు వీరేశ్, గోపాల్, రమేశ్ నాయక్, పాపయ్య, ఈదమ్మ, బాలమ్మ, మైసమ్మ పాల్గొన్నారు.

చెరువులో ఆక్రమణలు తొలగించండి

మణికొండ: ఇబ్రహీంబాగ్ చెరువు చుట్టు పక్కల ఆక్రమణలు తొలగించడంతో పాటు అందులోని గుర్రపుడెక్కను తీయాలని మణికొండ మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ బి. పద్మారావు ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎండీసీ పరిధిలోని ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువు బాధ్యతలు తీసుకున్నారన్నారు. కొంతవరకు అభివృద్ధి చేసినా పూర్తి స్థాయిలో చేయలేకపోయారన్నారు. దాంతో తిరిగి అందులో గుర్రపు డెక్క పెరిగి దోమల వ్యాప్తికి కారణమవుతుందన్నారు. చుట్టుపక్కలా సర్వే నంబర్లు ఇతరులవి చూపుతూ చెరువుకు చెందిన సర్వేనంబర్ 44లో నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. చెరువులకి మురుగునీరు వస్తున్న పందెన్‌వాగులోని మట్టి, చెట్లను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చూడాలని, అలాగే మ్యాన్‌హోళ్లను సరిచేయాలని కోరామన్నారు.

గమ్యం గతి తప్పుతోంది!

సరైన సమయానికి.. అనుకున్న ప్రదేశానికి వెళ్లాలనే తొందరలో ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఆత్రుత వారి గమ్యాన్నే మార్చేస్తోంది.

- మృత్యువులా వెంటాడుతున్న అతివేగం
- ప్రాణాంతకంగా మారుతున్న ప్రైవేట్ వాహనాల ప్రయాణం
- ఇప్పటికే ప్రాణాలు కోల్పోయిన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు


ప్రేమ్‌కుమార్ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న డీఈఓ సుశీందర్‌రావు తదితరులు


ఆగాపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం(ఫైల్)

మంచాల: అతివేగం ప్ర యాణికుల ప్రాణాలను బలితీసుకుంటుంది. ఇలాంటి దుర్ఘటనలతో పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటూ.. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు విధులకు హాజరయ్యేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. నగరంలోని ఉప్పల్, ఎల్బీనగర్, బీఎన్‌రెడ్డి, తుర్కయంజాల్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటూ ఇబ్రహీంపట్నం, యాచారం, మాల్, మాడ్గుల, చారకొండ, నల్గొండ జిల్లా చౌటుప్పల్, వలిగొండ, చింతపల్లి, నాంపల్లి, మల్లేపల్లి మండలాలకు.., సంతోష్‌నగర్ నుంచి కందుకూరు, తలకొండపల్లి, కడ్తాల్, ఆమనగల్లు, వెల్దండ మండలాలకు వెళ్లే ఉద్యోగస్తులు ముందుగా వాహనాన్ని మాట్లాడుకుని నెలకు కొంత మొత్తం డబ్బు చెల్లిస్తున్నారు. ఉదయాన్నే సాగర్ రింగ్ రోడ్డు నుంచి మొదలుకుని ఉద్యోగస్తులను ఎక్కించుకుని మల్లేపల్లి వరకు చేరవేస్తారు. సాయంత్రం తిరుగు ప్రయాణం ఉంటుంది. వీరి పని ప్రదేశాలకు, గమ్యస్థానాలకు సమయానికి చేర్చాలనే తొందరలో వాహనాలను అతి వేగంగా నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో ఎన్నో ప్రమాదాలు సంభవించినా.. మార్పు రాకపోవడం శోచనీయం.

సంతాపం వ్యక్తం చేసిన డీఈఓ

ఆగాపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఉపాధ్యాయుడు ప్రేమ్‌కుమార్ మృతదేహాన్ని డీఈఓ సుశీందర్‌రావు సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తంచేశారు.

ఆగాపల్లి ప్రమాదం అదే తరహా..


ఉపాధ్యాయుడు ప్రేమ్‌కుమార్(ఫైల్)

మంచాల మండల పరిధిలోని ఆగాపల్లి వద్ద సోమవారం సాయంత్రం 'స్విఫ్ట్‌ను ఢీకొట్టిన తుఫాన్' ఇదే తరహా ప్రమాదం. తుఫాన్‌లో మాడ్గుల మండల పరిధిలోని కులుకులపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్(43), బాలనారాయణ, కృష్ణారెడ్డి, వెంకటయ్య, నాగిళ్ల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, విమల, లలితామణి, శ్రీదేవి, శేఖర్‌రెడ్డి, శారద ఉన్నారు. వీరు ప్రయాణిస్తున్న తుఫాన్ ఎదురుగా వచ్చిన స్విఫ్ట్‌ను ఢీ కొట్టడంతో ఆగాపల్లి వాసి వంగూరి ఎర్రేశ్(40) ఘటనా స్థలిలోనే మృతి చెందాడు. ఉపాధ్యాయుడు ప్రేమ్‌కుమార్ నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. పలువురు క్షతగాత్రులవ్వగా వారిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

CONSULTANCY SERVICES
■HMDA / LRS, Layout Plans, LRS, Buildings, Godowns, CLU, Industrial Services @ SJC Complex Ameerpet. 9347307793. [H-787807]

FLAT FOR SALE
■Premium Ready to Occupy Near Sahara Estates Beside 100 FEET 2 ROADS, 2bhk,1110 SFT, LB NAGAR 3bhk,2700 SFT & Vanastlipuram 260 yds Land For Sale. PH: 9396145146. [H-801485]

HOUSE FOR SALE
■మహేశ్వరంలో 76 లక్షలకే 167 చ॥గ॥ గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు 90% బ్యాంక్‌లోన్ కలదు. సంప్ర: 7989493073. [H-799702]
■హయత్‌నగర్ మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు, S/F, 1600 Sft కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగు నీరు, డ్రైనేజీ కూడా కలదు. కేవలం 99 లక్షలు. ఫోన్: 9849688626. [HA-1544]

LAND FOR SALE
■నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకి, 5 గుంటలు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 6304614531. [H-787929]

PLOT FOR SALE
■షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [HA-799908]
■బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ 80% బ్యాంక్‌లోన్ కలదు. సంప్ర: 77998 93899 [G-3131]
■హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]
■షాద్ నగర్ మున్సిపల్ పరిధిలో గజం 15999/- వేలకే HMDA, APPROVED తో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9030591797. [H-787928]
■VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, సున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర : ✆ 73373 11924 [B-222]

Services

BUSINESS SERVICE
■మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-801583]

BUSINESS OFFER
■కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 9773917835. [T-1252668]
■ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన LED's, TU's AC's, Mobiles కొత్తవి కొనబడును/ అమ్మబడును. EMI, CREDITCARD లో బ్యాలెన్స్ ఉన్నవారికి SPOT పర్సనల్/బిజినెస్ ఫైనాన్స్ సలహాలు Vacant Chits 1 Lakhs to 1 Crore. PH: 9100729947. [HA-3645]

HOME NEEDS

PEST CONTROL
■9550446581 చెదలు, బొద్దింకలు కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ డోర్స్, విండోస్, కబోర్డ్స్ పౌడర్ రాలుట, 5 సం.ల గ్యారంటీ. ఫోన్: 9666566081 [HA-96696]

PERSONAL CARE

CHANGE OF NAME
■I, Potireddi Adithya S/o. Pothireddy Sreenivasa Rao, R/o. F No. 304, 3rd Floor, Suseela Sadan Apartments, Anandnagar Colony, Khairthabad, Hyd-04, Changed my name as POTHIREDDY ADITHYA [H-787806]
■I, Sumana Sri Jumberu W/o, Jumberu Shyam R/o 2-58, Macharla have changed my name to BATTU MOUNIKA. [DA-32646]
■I, Mohammed Azizuddin, S/o Mohammed Azimuddin declare that I have changed my name from Mohmad Aziz to Mohammed Azizuddin, both the name belong to the same person. [H-799907]
■I, David Philip, S/o. David Alphons, R/o. H.no: 4-471/2, Marthanda Nagar, New Hafeezpet, Serilingampally Mandal, R.R. Dist-500049, Telangana, have changed my name as MOHAMMED ABRAR for future purposes. [HA-13503]
■I, AVINASH KUMAR JHA , Son of NO - JC691869L SUBMAJRT SHRAVAN KUMAR JHA Presently Residing at House No B223,B BLOCK, JANAPRIYA ARACIDA, KOWKOOR, SECUNDERABAD, MEDCHAL(DISTRICT), TELANGANA (STATE) Stating that I have changed my name from AVINASH KUMAR JHA to AVINASH JHA as per Affidavit dated 24 Feb 2024 before D. Rajeshwar Rao, B.Com., L.L.B., Advocate and Notary Roll No. 38 AA 424874, GO. No. 2742, Bollaram, Secunderabad, Telangana State. [H-804806]

OLD AGE HOME
■నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్డ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

Wanted
■హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 18k ఫోన్: 9640258899 / 9640468899 [H-793696]
■రిసెప్షనిస్ట్ టెలికాలర్స్, విలేకర్లు, వీడియా ఎడిటర్లు, కరెక్షన్స్, DTP, డ్రైవర్లు, కుక్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్. జీ: 15k - 20k ఫ్రీ హాస్టల్. ఫోన్: 9100729447. [HA-3644]
■మహిళలు/పురుషులు మా కంపెనీ కొరకు 18–50 సం॥ లోపు అర్జెంటుగా కావలెను. జీ: 15–30 వేల వరకు. ఫ్రీ రూమ్+భోజనం డైరెక్ట్ జాబ్ ఫోన్: 8886733005. [H-799805]
■అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ షాద్‌నగర్, KPHB, బాచుపల్లి, IDA బొల్లారం, పటాన్‌చెరువు, తార్నాక, AS రావ్ నగర్, ECIL. జీ. 12-15k + రూమ్, కూచారం. ఫోన్: 9492883231 [HA-13068]
■రిసెప్షనిస్ట్, టెలికాలర్, విలేకర్లు, వీడియో ఎడిటర్లు, కలెక్షన్స్, DTP, డ్రైవర్లు, కుక్స్, సూ॥ వైజర్, హెల్పర్స్ జీ॥ 15–18k, ఫ్రీ హాస్టల్ @ 9505288777, ఉప్పల్, కొంపల్లి. [H-801672]
■వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-801600]
■Hormann Doors for Home and Industry Requires Building Materials, Experienced Marketing Executives to Market Work. Cell : 98850 00541, 98850 00832. [NA-10494]
■Urgently Required Event Managers / Coordinators, Corel Draw & Website Designers, Video Editors, Content Writers, Digital marketing Team, Senior & Junior Accountants. Graduates with fluency In English, Hindi, Telugu must have good experience with communication Skills & computer knowledge MS office Walk-in at poultry India, Jubilee hills, Road No 36. Hyderabad / Send CV to: info@poultryindia.co.in Contact: 7997994333 / 4338 [H-804805]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు | జోన్ సెంటర్స్
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ -34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

యువతి అదృశ్యం


బషీరున్నీసా (ఫైల్)

పహాడీషరీఫ్: యువతి అదృశ్యమైన ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు మంగళవారం తెలిపిన ప్రకారం.. షాహీన్‌నగర్ సైఫ్ కాలనీకి చెందిన సయ్యద్ వహీదుల్లా హుస్సేనీ కుమార్తె సయ్యదా బషీరున్నీసా(19) ఇంటి వద్దే ఉంటుంది. ఈ నెల 25న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించిన బషీరున్నీసా ఉదయం లేచి చూసేసరికి కనిపించ లేదు. స్థానికంగా గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడం, ఇటీవల యాహ్యా పాషా అనే యువకుడితో మాట్లాడుతుండడాన్ని బట్టి అతడిపైనే అనుమానం ఉందంటూ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 87126 62366 నంబర్‌లో సమాచారం అందించాలని కోరారు.

బాలిక ఫొటో ఇన్‌స్టాలో పోస్టు

యువకుడిని చితకబాదిన కుటుంబ సభ్యులు

కొందుర్గు: సామాజిక మాధ్యమంలో బాలిక ఫొటోను పోస్టు చేసిన యువకుడిని ఆమె కుటుంబ సభ్యులు చితకబాదారు. ఈ ఘటన మండల పరిధిలోని పర్వతాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి కుమార్ గ్రామంలోని ఓ బాలిక ఫొటోకు ఆడియో జతచేసి ఇన్‌స్టాగామ్‌లో పోస్టు చేశాడు. ఆగ్రహించిన ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు సోమవారం రాత్రి యువకుడిని చెట్టుకు కట్టేసి కొట్టారు. పోలీసులకు విషయం తెలియడంతో వారు ఘటనాస్థలికి చేరకుని బాధితుడిని విడిపించారు. కుమార్ ఫిర్యాదు మేరకు శేఖర్, భీమయ్య, వీరమణి, శ్రీశైలంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడి చేసింది సినీ నటి సౌమ్య జాను

ట్రాఫిక్ హోంగార్డుపై దాడి కేసులో నిందితురాలి గుర్తింపు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుపై దాడి ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హోంగార్డుపై దాడికి పాల్పడింది సినీనటి సౌమ్యజాను గా గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 24న బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లోని అగ్రసేన్ జంక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డుపై జాగ్వార్ కారులో రాంగ్‌రూట్‌లో వచ్చిన ఓ మహిళ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అతడిపై దాడికి పాల్పడింది. పోలీసులు సదరు మహిళపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కాగా సంఘటనకు కారణమైన మహిళను సినీనటి సౌమ్య జానుగా గుర్తించిన బంజారాహిల్స్ పోలీసులు ఆమె కోసం గాలిస్తున్నారు.

వైద్య నిబంధనలు తప్పనిసరి

- ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి
- డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి


ప్రథమ చికిత్సకేంద్రాన్ని పరిశీలిస్తున్న విజయలక్ష్మి

కొత్తూరు: అనారోగ్యంతో తమ వద్దకు వచ్చే వారికి ఆర్ఎంపీలు, పీఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి సూచించారు. మంగళవారం ఆమె పట్టణంలోని పలు ఆస్పత్రులు, క్లినిక్‌లలో తనిఖీలు చేపట్టారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.. తమ వద్దకు వైద్యం కోసం వచ్చే వారికి ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సలు నిర్వహించి తదుపరి వైద్యం కోసం పెద్ద ఆస్పత్రులకు రెఫర్ చేయాలన్నారు. నేమ్ బోర్డుల్లోనూ ప్రథమ చికిత్స కేంద్రం అనే ఉండాలని సూచించారు. కాగా పట్టణంలో పలువురు ఆర్ఎంపీలు ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించామన్నారు. కొన్ని క్లినిక్‌లలో అనుమతులు లేకుండానే మెడికల్ షాపులు నిర్వహించడంతో పాటు నిపుణులైన సిబ్బంది లేకుండానే మందులు విక్రయిస్తున్నారన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో పీహెచ్‌సీ వైద్యుడు హరికిషన్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న క్రీడాపోటీలు


బాల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న మహిళలు


పురుషుల జట్టు

ఏజీవర్సిటీ: వ్యవసాయ వర్సిటీలో బోధన సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన విశ్వ విద్యాలయాల సిబ్బంది పాల్గొని క్రీడలతో పాటు సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ చూపుతున్నారు. మంగళవారం జరిగిన బాల్ బ్యాడ్మింటన్‌లో రాజేంద్రగనర్ జోన్, క్రికెట్‌లో మధ్య తెలంగాణ జోన్ విజయం సాధించింది. కాగా నేటితో పోటీలు ముగియనున్నాయని నిర్వాహకులు తెలిపారు.


క్రికెట్‌లో విజయం సాధించిన మధ్య తెలంగాణ జోన్ జట్టు

తాళం వేసిన ఇళ్లలో చోరీ

బంగారు, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన దుండగులు


చిందరవందరగా పడేసిన వస్తువులు

కందుకూరు: తాళం వేసిన ఇళ్లలో గుర్తు తెలియని దుండగులు బంగారం, వెండి ఆభరణాలతో పాటుగా నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని దెబ్బడగూడలో సురసాని కమలమ్మ సోమవారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. పక్కనే ఇంటికి చెందిన కళ్లెం లక్ష్మమ్మ 15 రోజుల క్రితం తాళం వేసి వేరే ఊరెళ్లింది. విషయాన్ని గమనించిన దుండగులు సోమవారం అర్ధరాత్రి తాళాలు పగులగొట్టి ఆ రెండు ఇళ్లలో చొరబడ్డారు. బీరువాలు తెరిచి కమలమ్మ ఇంట్లో తులం బంగారం, రూ.42వేల నగదు, లక్ష్మమ్మ ఇంట్లో పది తులాల వెండి పట్టాగొలుసులు అపహరించారు. మంగళవారం ఉదయం విషయం గమనించిన ఇరుగు పొరుగువారు యజమానులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ మక్బూల్‌జానీ ఆధ్వర్యంలో పోలీసులు, క్లూస్ టీం ఆధారాలను సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు ముమ్మరం చేశారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

శంషాబాద్: చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతిచెందింది. ఆర్‌జీఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని రాంనగర్ గుండు ప్రాంతంలో నివాసముంటున్న రాజ్యమ్మ (50) తన చిన్న కుమారుడు శ్రీకాంత్‌తో కలిసి బైక్‌పై సొంతూరు మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండకు వెళ్లింది. సోమవారం సాయంత్రం తిరిగి వస్తుండగా పట్టణంలోని నెక్సా షోరూం సమీపంలో రాజ్యమ్మ కళ్లు తిరిగి కిందపడడంతో తలకు బలమైన గాయలయ్యాయి. వెంటనే స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించి మంగళవారం మృతిచెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోషల్ మీడియాలో చూసి నేర్చుకున్నాడు!

- అధికారులు, నేతల పేర్లతో 'సోషల్ ఖాతాలు'
- సందేశాలు పంపి డబ్బు డిమాండ్
- రాజస్తాన్ యువకుడి అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీ సీవీ ఆనంద్ పేరుతో సోషల్‌మీడియాలో నకిలీ ఖాతాలు క్రియేట్ చేసి, డబ్బు డిమాండ్ చేసింది రాజస్థాన్‌కు చెందిన జాఫర్ ఖాన్‌గా తేలింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాకు చెందిన ప్రత్యేక బృందం ఇతడిని అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చింది. ఇతను దాదాపు 20 మంది ప్రముఖుల పేర్లతో ఇదే తరహాలో నకిలీ సృష్టించినట్లు వెలుగులోకి వచ్చిందని అదనపు సీపీ (నేరాలు) ఏవీ రంగనాథ్ మంగళవారం వెల్లడించారు. రాజస్థాన్‌లోని సమోలా ప్రాంతానికి చెందిన జాఫర్ ఖాన్ ఇంటర్మీడియట్ వరకు చదివాడు. ఆపై బతుకుతెరువు కోసం ఓ స్పేర్‌పార్ట్స్ దుకాణంలో పని చేస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం మీడియాలో వచ్చిన ఓ వార్త ఇతడి దృష్టిని ఆకర్షించింది. ఉత్తరాదికి చెందిన అనేక మంది దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖుల పేర్లు, ఫొటోలు వినియోగించి సోషల్‌మీడియాలో నకిలీ ఖాతాలు తెరుస్తున్నారని, వీటిని వినియోగించి పలువురిని డబ్బు అడుగుతున్నారని దాని సారాంశం. దీనికి ఆకర్షితుడైన అతగాడు తాను కూడా అదే పంథా అనుసరించాలని నిర్ణయించుకున్నాడు. తెలంగాణతో పాటు జమ్మూకాశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ తదితర ప్రాంతాలకు చెందిన ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యే వివరాలను ఇంటర్‌నెట్ నుంచి తెలుసుకున్నాడు. దాని ద్వారానే ఫొటోలు డౌన్‌లోడ్ చేశాడు. వీటిని వినియోగించి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్‌ల్లో ఫేక్ ఖాతాలు తెరవడంతో పాటు ఓ నెంబర్‌తో వాట్సాప్‌ను యాక్టివేట్ చేశాడు. మారు పేర్లతో రూపొందించిన సోషల్‌మీడియా ఖాతాల ద్వారా ఆయా అధికారులు, నేతలకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపి యాక్సెప్ట్ చేయించుకున్నాడు. ఇలా ఇతడికి వాళ్ల ఫ్రెండ్స్ లిస్టులో ఉన్న వారి వివరాలు తెలిశాయి. ఆ తర్వాత అసలు కథ ప్రారంభించిన ఇతగాడు తాను రూపొందించిన దాదాపు 20 నకిలీ ఖాతాల నుంచి ఆయా ప్రముఖులు, అధికారుల ఫ్రెండ్స్‌కు సందేశాలు పంపేవాడు. వివిధ రకాలైన సాంకేతిక కారణాలు చెబుతూ చిన్న చిన్న మొత్తాలు డిమాండ్ చేసేవాడు. డిస్‌ప్లే పిక్చర్లు చూసి మోసపోతున్న వారు జాఫర్ ఖాన్ అడిగిన మొత్తం బదిలీ చేశారు. ఇతను గత నెలలో సీవీ ఆనంద్ పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్‌ల్లో ఖాతాలు తెరిచాడు. ఈ విషయాన్ని గుర్తించిన ఏసీబీ ఐటీ సెల్ అధికారులు సిటీ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.సైదులు నేతృత్వంలోని బృందం కేసు దర్యాప్తు చేసింది. సాంకేతిక ఆధారాలను బట్టి నిందితుడు జాఫర్ ఖాన్‌ను గుర్తించిన పోలీసులు సమోలాలో ఉన్న అతడిని అరెస్టు చేసి తీసుకువచ్చారు. న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. తనకు దక్షిణాదికి చెందిన వారు ఎవరూ డబ్బు చెల్లించలేదని, ఉత్తరాది వాళ్లు మాత్రం తరచూ చెల్లిస్తున్నారని ప్రాథమిక విచారణలో జాఫర్ ఖాన్ వెల్లడించాడు. పూర్తి వివరాలు తెలుసుకోవడం కోసం ఇతడిని కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకోవాలని నిర్ణయించారు.